


ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన వద్దు

ప్రజాశక్తి - సీతానగరం

రైతుల పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని వైసిపి జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అపోహలకు తావు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టిందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఆర్‌బికెల్లో ఆన్‌లైన్‌లో కొన్ని సాంకేతిక ఇబ్బందులు తలెత్తడం వల్ల ధాన్యం కొనుగోలు విషయంలో కొంత జాప్యం జరుగుతోందని, ఆ సమస్యను పరిష్కరించేందుకు అటు వ్యవసాయ అధికారులు ఇటు సాంకేతిక సిబ్బంది త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే మార్కెట్ యార్డు కమిటీ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

అర్హులైన పేదలకే సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-చాగల్లు

ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు పేద వర్గాల ప్రజలకు అందించే విధంగా సిఎం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. సోమవారం చాగల్లు మండలం ఊనగట్లలో రూ.17.50 లక్షలతో భారత్ నిర్మాణ్ సేవా కేంద్ర భవనాన్ని మంత్రి ప్రారంభించారు. తదనంతరం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అన్ని వర్గాలను, ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని, పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలు ఆయా పేద, నిరుపేద కుటుంబాలు, మహిళల ఆర్థిక సాధికారత కోసం నవ రత్నాలు పథకాలను మూడేళ్లుగా వైఎస్ఆర్ చేయూతను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, కరోనా విపత్తు వచ్చి ఆదాయ వనరులు లేకపోయినా రుణమాఫీ, సున్నా వడ్డీ పథకాలు, వైఎస్ఆర్ చేయూత వంటి పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి వనిత చెప్పారు. వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా జీవనోపాధిని ప్రోత్సహించడంలో భాగంగా రిటైల్ వ్యాపార రంగంలో ఉన్న అర్హులైన పేద నిరుపేద మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నట్లు చెప్పారు. నేడు వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికు చేరుకోగలిగారని చెప్పారు. మూడేళ్లుగా ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ మహిళల ఆర్థికంగా వెనక బడిన వర్గాల వారికి కుల మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందించినట్లు చెప్పారు. సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల, మత, పార్టీ, రాజకీయాలకతీతంగా భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, 60 ఏళ్ల నిండితే పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా చేయూత, కాపు నేస్తం, రైతు భరోసా, పేదలకు ఇళ్ల స్థలాలు ఇటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.


సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి వనిత

ప్రతిగ్రామంలో రైతులకు సూచనలు, సలహాలు, ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు ఆత్కూరి దొరయ్య, గూడపాటి శ్రీమన్నారాయణ, ఆత్కూరు గోపి, కంకటాల శ్రీను, ఎఎంసి చైర్మన్ వల్లభని గంగాధర్, జెడ్‌పి వైఎస్ చైర్మన్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, స్పందనలో దరఖాస్తు చేసిన ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలోనే పరిష్కరించి అర్జీదారునికి న్యాయం చేయాలని కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 126 అర్జీలను జెసి తేజ్ భరత్, డిఆర్ఒ జి.నరసింహులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పౌరసేవలను అందించే క్రమంలో అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ దిశలో పథకాలు అర్హులైన వారికి వర్తింపజేయడంలో అదేస్థాయిలో అధికారులు సిబ్బంది పనిచేయాల్సి ఉంటుందన్నారు. స్పందనలో దరఖాస్తు చేసిన ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలోనే పరిష్కరించి అర్జీదారునికి న్యాయం చేయాలన్నారు. స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీ ఓపెన్ కాకుండా అత్యంత జాగ్రత్తగా పరిష్కరించాల్సిన బాధ్యత ఆయా శాఖాధికారులపై ఉందన్నారు. ప్రతి శాఖ వారి పరిధిలోని అర్జీలను క్షేత్రస్థాయిలో అర్జీదారుని ఇంటి వద్ద ఫోటో తీసుకొని వారి వివరాలను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతి గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పందనపై సమీక్ష నిర్వహిస్తున్నారని, అధికారులు వ్యక్తిగత బాధ్యతతో స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోనే పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్‌భరత్ మాట్లాడుతూ స్పందన ద్వారా వచ్చిన అర్జీల పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో ఇద్దరు ప్రత్యేక కార్యదర్శులు, 250 మంది సిబ్బంది పనిచేస దృష్ట్యా జిల్లా స్థాయిలో వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీదారుడు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా నాణ్యతతో కూడిన పరిష్కార పత్రాన్ని అందించి ఫోటోతో సహా ఆన్‌లైన్‌లో పొందు పర్చాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 546 అర్జీలు పరిష్కారం చేయాల్సి ఉన్నాయని, వాటిలో 23 ఫిర్యాదులు తిరిగి వచ్చాయని చెప్పారు. 48 గంటల్లోగా పరిష్కారం చేయాల్సినవి 10 అర్జీలు, 24 గంటల్లో


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

పరిష్కరించాల్సినవి 11 అర్జీలు, 5 రోజుల్లో పరిష్కారం చేయాల్సినవి 31 ఉన్నాయని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, జిల్లా అధికారులు డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ డాక్టర్ ఎం.సనత్‌కుమారి, సిపిఒ కె.ప్రకాష్, ఆర్ డబ్ల్యు ఎస్ఎస్ఇ డి.బాలశంకర్, డిపిఒ పి.జగదాంబ, డిఎస్ఒ పి.ప్రసాదరావు, జిల్లా హౌసింగ్ అధికారి బి.తారాచంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాధవరావు, పశుసంవర్ధక శాఖ అధికారి సత్యగోవిందం, డ్వామా పీడీ జిఎస్.రామగోపాల్, డిఆర్‌డిఎ పీడీ సిడిపిఒ కె.విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చందన ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి -ధవళేశ్వరం


అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, నాగేశ్వర్

చందన చేయూత ట్రస్ట్ సౌజన్యంతో 4వ రోజు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ డాక్టర్ మాధవీలత సోమవారం ప్రారంభించారు. వైసిపి రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ చందన చేయూత ట్రస్ట్ ద్వారా నిత్య ఉచిత అన్నదానం కోసం ఒక సంచార వాహనాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం 4వ రోజు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉచిత అన్నదానం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ చందన చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందనీయమని ప్రశంసించారు. రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డనేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ చందన చేయూత ట్రస్ట్ ద్వారా పేదలకు నిరంతరం నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని, దానిలో భాగంగా ప్రతి రోజూ ఒక ప్రదేశంలో ఈ ఉచిత అన్నదాన సంచార వాహనము ద్వారా అన్నదానం కొనసాగుతుందని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో పరిధిలోని కడియం, ధవలేశ్వరం, కడియపులంక పూల మార్కెట్, కలెక్టరేట్, ఐదుబళ్ల మార్కెట్, మల్లయ్యపేట తదితర ప్రధాన జనసంచార కూడళ్లల్లో రోజుకోచోట ఏర్పాటు చేస్తామని చందన నాగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముద్దాల అను, మత్సేటి. శివ, కెవి.సుబ్బారెడ్డి, గోలి. దేవ కుమార్, వైఎస్ కుమార్ పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

విద్యార్థికి ఎపిటిఎఫ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని కృష్ణంపాలెం పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని రాపాక శ్రీక్ష్మికి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండడంతో ఎపిటిఎఫ్ ఆధ్వర్యాన ఆమె రూ.25 వేల సాయం అందజేశారు. పాఠశాల నుండి ఇంటికి వెళు తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి 25 రోజులుగా ఆమె రాజమహేంద్రవరం సన్ స్టార్ ఆసుపత్రిలో ఉంది. తల్లిదండ్రులు నిరుపేదల కావడంతో ఎపిటిఎఫ్ అధ్యక్షుడు డిడి.రావు వాట్సాప్ ద్వారా జిల్లాలోని ఉపాధ్యాయులకు సందేశం పంపారు. ఆమేరకు ఉపాధ్యాయులు పంపిన రూ.25 వేలను హాస్పిటల్‌కు వెళ్లి విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సిరాజ్, జిల్లా కార్యదర్శి ఎస్.రాజశేఖర్, నాని ఉన్నారు.

దుంప పంటలపై సమాచార కేంద్రం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

కొవ్వూరు ఉద్యాన పరిశోధన కేంద్రంలో దుంప పంటలపై రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు రైతుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ వైఎస్ఆర్ హెచ్‌యు వెంకట్రామన్న గూడెం విసి డాక్టర్ టి.జానకిరామ్ అన్నారు. ఆలిండియా ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొవ్వూరు ఉద్యాన పరిశోధన కేంద్రంలో సోమవారం దుంప పంటల్లో అధిక దిగుబడిపై పాటించాల్సిన మెలుకువలు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం, ఎస్‌సి సబ్ ప్లాన్ క్రింద ఎంపిక చేసిన రైతులకు కంద విత్తనము, ఎరువులు, మందులు పంపిణీ కార్యక్రమంలో జానకి రామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కంద విత్తనాలు, ఎరువులు, 2019 నుంచి మందులు పంపిణీ చేస్తున్నామని, ఈ సంవత్సరం రూ.13 లక్షలతో వీటిని పంపిణీ చేస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న విసి జానకిరామ్

రాష్ట్రంలో 20 వేల 800 హెక్టార్ల పైచిలుకు దుంప పంటలు సాగు చేసుకుంటున్నట్టు చెప్పారు. దేశంలో నలుమూలల్లో ఉన్న అరటిలో రకాలను కొవ్వూరు ఉద్యాన పరిశోధన కేంద్రంలో త్వరలో ఉంచుతామని తెలిపారు. 2014లో ఆలిండియా ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌లో బెస్ట్ అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎంఎన్.షీల, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర ఎస్.సునీత, డిహెచ్ఒ వి.రాధాకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - సీతానగరం

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సోమవారం రాజానగరం జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతులతో కలిసి కోరుకొండ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బలరామకృష్ణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు చేయకపోవడంతో రైతులు రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనని పక్షంలో జనసేన పార్టీ ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ ధర్నాలో రైతులు, అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, మట్టా నాగేశ్వరరావు, శ్రీరంగపట్నం జనసైనికులు, కోరుకొండ మండల జనసైనికులు పాల్గొన్నారు.

వికలాంగ బాలలకు ట్రై సైకిల్స్ అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

మానసిక వికలాంగులైన 9 మంది చిన్నారులకు రూ.90 వేల విలువైన 5 ట్రై సైకిల్స్, 4 సిపి సైకిల్స్ ను కలెక్టర్ మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్ అందజేశారు. సోమవారం స్థానిక స్పందన సమావేశంలో కలెక్టర్ చిన్నారులకు ట్రై సైకిల్స్ అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ రాజమహేంద్ర వరం, తాడితోటలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వీరి కోసం భవిత పాఠశాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇక్కడ చదువుతున్న పిల్లలను ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. భవిత వికలాంగుల పాఠశాలలోని మానసిక విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, డివిజనల్ స్థాయి అభివద్ధి అధికారి పత్యేకంగా ఆ స్కూల్‌ను సందర్శించి, అక్కడి విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ స్కూల్ పరిధిలో మొత్తం 46 మంది విద్యార్థులు ఉన్నారని, వారిలో అర్హత ఉండి ఇంకా పెన్షన్ రానీ వారిని గుర్తించి, వారి కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్ భరత్, డిఇఒ ఎస్.అబ్రహాం, విభిన్న ప్రతిభా వంతుల శాఖ సూపరింటెండెంట్ నాగభూషణం, ఉపాధ్యాయరాలు ఎల్.వరలక్ష్మి పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ : ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో రూ.2.2 లక్షల విలువైన చెక్కులను ఇద్దరికీ అందజేశారు. వీరిలో వీర్ని ఉమామహేశ్వరికి రూ.60 వేలు, కరిమిరెడ్డి నారాయణకు రూ.1.6 లక్షలు విలువైన చెక్కులను ఎంపీ భరత్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంపీ భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి పాల్గొన్నారు.

మోర్తలో ఫ్యామిలీ ఫిజీషియన్

ఉండ్రాజవరం : పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఉషాదేవి, 104 వాహన డాక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం మోర్త సచివాలయం-2 లో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు గర్భిణులు, 20 మంది బిపి, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు, ఒక క్షయ వ్యాధిగ్రస్తుడు, పక్షవాతం, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఒకరు, మొత్తం 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన సూచనలు, మందులు అందించారు. ఈ కార్యక్ర మంలో సచివాలయ ఎంఎల్‌హెచ్‌పి, కె.రోజా, ఎఎన్ఎం, సిహెచ్.జ్ఞానేశ్వరి, సూపర్‌వైజర్లు జి.వెంకట రాజు, కెకె.సుభాషిణి, హెల్త్ అసిస్టెంట్ కె.సీతయ్య, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మృతి

ఉండ్రాజవరం : తాడిపర్రులోని ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న లంకపల్లి వెంకటేశ్వరరావు ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. ఆయన స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు మండలం అప్పారావుపాలెం. ఎంఇఒ పివియస్.నాగరాజు, ఉపాధ్యాయ బృందం ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

జిపిడిపిపై రెండు రోజుల శిక్షణ

సీతానగరం : రెండు రోజుల పాటు గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి ఎంపిడిఒ రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఫెసిలీయేటర్లు, లైన్ వర్కర్లు, సచివాలయం సిబ్బందికి, సంబంధిత శాఖల అధికారులకు జిపిడిపిపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 6వ తారీఖు నుండి 7 వ తారీఖు వరకు రెండు రోజుల పాటు శిక్షణ అందిస్తున్నారు. 2023, 2024 సంవత్సరాలకు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పణాళికలు రూపొందించడానికి, ఏ పనులు చేయాలో అవగాహన కల్పించడానికి శిక్షణ ఏర్పాటు చేస్తామని సీతానగరం ఎంపిడిఒ రమేష్ తెలిపారు.

వెంకట్రావు సేవలు అభినందనీయం

గోపాలపురం : ఫిజియోథెరపీ వైద్యులు వెంకట్రావు అందించిన సేవలు అభినందనీయమని హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.శోభారాణి తెలిపారు. వైద్య వృత్తిలో అంకితభావంతో సేవలందించి పదోన్నతిపై వెళు తున్న సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆయనను ఘనంగా సత్కరించారు. చింతలపూడి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళుతున్న వంపు గడప వెంకట్రావు (మైకేల్), సతీమణి అశ్విని దంపతులను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ ఫిజియోథెరపీ విభాగంలో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 సంవత్సరాల కాలం ఎంతోమంది రోగులకు సేవలు అందించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అన్ని విభాగాల వైద్యులూ అందుబాటులో ఉన్నారన్నారు.

భవన కార్మికులను మోసగించిన సిఎం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

రాష్ట్రంలో 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందర్‌బాబు విమర్శించారు సోమవారం ఐదు బళ్ళ మార్కెట్ సెంటర్‌లో శ్రీ విజయ దుర్గ తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సుందర్ బాబు మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే లక్ష్యంతో 2009లో కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డుని సంక్షేమ పథకాల అమలు చేయవద్దని కార్మిక శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 1214 మెమోలు జారీ చేసిందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన అల్పదాయ వర్గాల వారు అత్యధికంగా ఉన్న భవన నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమం కోసం బిల్డింగు వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పునర్దించాలని, బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గతంలో కార్మికుల పెండింగు సమస్యలు పరిష్కారం కోసం మంజూరు చేసిన పథకాలకు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ బీమా పథకం అమలకు ఇన్సూరెన్స్ కంపెనీలకు రూ.830 కోట్లను, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.450 కోట్లు తీసుకెళ్లారని, ఇప్పుడు కొత్తగా మున్సిపాలిటీలు కార్పొరేషన్ నగరాలలో వసూలు చేసిన బిల్డింగు వర్కర్స్ వెల్ఫేర్ సెస్ నిధులను వెల్ఫేర్ బోర్డుకి జమ చేయడం లేదు. బోర్డుకి చెల్లించాల్సిన నిధిని స్థానిక మున్సిపల్ అవసరాలకు వాడుసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు



ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

అనుగుణంగా సంక్షేమ బోర్డుకి జమ చేయాలని, సంక్షేమ బోర్డుని యథాతథంగా మళ్లీ ప్రారంభించాలని, బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దొంగ కామరాజు కోశాధికారి మడ్డి శేషు కుమార్ నాయకులు రంగం జగన్ గుర్రం ఈశ్వరరావు మునగడ శ్రీను శివరామకృష్ణ కనకం లక్ష్మి మణికంఠ చైతన్యకుమార్ కార్మికులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి - సీతానగరం

చీపురుపల్లిలో మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో మంచినీటి సమస్య బాగా ఉందని,బస్సు సౌకర్యం లేదని ప్రజలు వివరించారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, రైతులకి సంబంధించి, కౌలు రైతులు కూడా దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నామని వాపోయారని తెలిపారు. రాబోయే కాలంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అవినీతి రహిత మేలైన పరిపాలన ప్రజలకు అందించడానికి తమకు అవకాశం ఇవ్వాలని పెందుర్తి గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా,


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

సుంకర అచ్చారావు, అడపా గణేష్, చిట్టూరి రంగారావు, గద్దె సురేష్, పోలిన కృష్ణ, పెందుర్తి బుజ్జియ్య చౌదరి, కోసూరి త్రిమూర్తులు రాజు, కాంగ్రేగుల ఫణికుమార్, మునికోడలి సోమరాజు, శెట్టిబత్తుల నాగరాజు, కర్రి నాగేశ్వరరావు, చిలకాని వీర్రాజు, సాకిరి రాజు, కప్పల సతీష్, బడుగు ప్రసాద్, రాజా రమేష్, కవల సత్యనారాయణ, టిడిపి సుబ్బు, పుక్కాల శ్రీను అభిమానులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అంటే.. అలవిగాని అప్పులు.. అడిగితే దాడులు, అందినకాడికి దోచుకోవడం.. అక్రమ కేసులు.. అర్ధరాత్రి అరెస్టులు.. ఇవేగా..!!



చేపల మార్కెట్ భవనం

చేపల మార్కెట్ భవనం ఇలా..

ప్రజాశక్తి-కడియం

కడియంలో చేపల మార్కెట్ భవనం నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ మత్స్య శాఖ నిధులు సుమారు రూ.5 లక్షలతో 2007-2009 మధ్యకాలంలో చేపల విక్రయదారుల భవనం నిర్మించి ప్రారంభించారు. కొద్ది సంవత్సరాలు వ్యాపారం సాగింది. అనంతరం కెనాల్ రోడ్డులో పంచాయతీ మరో కాంప్లెక్స్ (వ్యాపార సదుపాయం) నిర్మించడంతో చేపలు, మాంసం వ్యాపారులు తమ వ్యాపారాలను అక్కడకు తరలించారు. అప్పటి నుంచి మార్కెట్ భవనం నిరుపయోగంగా, చెత్తా చెదారంతో నిండిపోయింది. అత్యంత ఖరీదైన ప్రాంతం, వాణిజ్య కూడలిలో విలువైన భవనం నిరుపయోగంగా ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థపై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తాడిపర్రు గ్రామ సచివాలయంలో వారాహి ఫార్మర్ ప్రొడ్యూసర్ కో లిమిటెడ్ అనుబంధ సంస్థ నారాయణ సేవా సమితి శాఖ రైతు ఉత్పత్తిదారుల సంస్థపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించేందుకు, రైతులను సంఘటితపరిచి, రైతుల శ్రేయస్సుకు దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పిఒ) అన్నారు ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ చింతాకుల గోపాలకష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంకు చెందిన ఈ సంస్థ ప్రస్తుతం తూర్పు, పశ్చిమ, విశాఖపట్నం జిల్లాలలో తమ శాఖలు సేవలందిస్తున్నాయన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగి, చట్టపరంగా నమోదైన రైతులే నిర్మించుకున్న వ్యాపార సంస్థ అన్నారు. రైతులకు అధిక దిగుబడిని అందించడం, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం కలిగించడమే సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ సదస్సులో ఎఫ్‌పిఒ ఆవశ్యకత, సంస్థాగత స్వరూపం, రూపకల్పన గురించి అవగాహన కల్పించారు.

భూ రీ సర్వేకి సహకరించాలి

దేవరపల్లి : ప్రతి గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియ మొదలయ్యిందని, అందరూ సహకరించాలని తహసీల్దార్ ఎ.రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులు భూ రికార్డులు తాజా పరచుకొని ఆధునిక భూ రికార్డ్ పొందేందుకు సచివాలయంలోని విఆర్‌ఒలకు భూమి దస్తావేజులు, వీలునామా, పంపిణీ డీడ్, గిఫ్ట్ డీడ్, డి ఫారం పట్టా ఫొటోస్టాట్ నకలు, ఆధార్‌కార్డ్ ఫొటోస్టాట్, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ నకలు, సెల్‌ఫోన్ నెంబర్ వివరాలు, ప్రస్తుతం ఉన్న పట్టాదారు పాస్‌బుక్ నకలు, భూమిపై కోర్ట్ వివాదాలు ఉంటే వాటి పూర్తి వివరాలను వెంటనే అందజేసి రీ సర్వే చేయించాలని సూచించారు.

స్వచ్ఛంద సేవా సంస్థలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

స్వచ్ఛంద సంస్థల సేవలు దేశానికి నిరంతరం అవసరమని సమాజం కోసం సేవలు అందించే పార్డ్ ఇండియా వేదికలో సమాజ హితం కోరే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్డ్ ఇండియా గౌరవాధ్యక్షులు కారుమంచి గణేష్ కోరారు. పార్డ్‌ఇండియా స్వచ్ఛంద సంస్థ 2011లో దేవరపల్లి మండలం యర్నగూడెంలో ప్రధాన కార్యాలయం ఏర్పడిందని, రెండు తెలుగు రాష్ట్రాల్లో సంస్థ శాఖలు విస్తరించి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. బడి తర్వాత విద్యా పథకం నిరుపేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించడం ఫీడ్ ద హంగ్రీ పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసం, ప్రకతి వైపరీత్యాల సమయంలో సేవలు సహాయం అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సంస్థకు దాతలు అందించే విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉందన్నారు.

పలువురికి పరామర్శ

నిడదవోలు : సిపిఎం నాయకులు బాషా ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పలువురు కలిసి పరామర్శించారు. తెలుగుదేశం నాయకులు కుందుల సత్యనారాయణ, గూడపాటి వెంకట్రావు, వాకలపూడి వెంకటరత్నం, మద్దుకూరి రాధా, ఎస్‌కె.బాబు పరామర్శించిన వారిలో ఉన్నారు. నిడదవోలులో టిడిపి కార్యకర్త యర్రంశెట్టి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కుందుల వీర వెంకట సత్యనారాయణ, గూడపాటి వెంకట్రావు, వి.వెంకటరత్నం, బాబు, జి.దాము పరామర్శించారు.

భవిత సెంటర్‌లో పిల్లలకు అన్నదానం

ప్రజాశక్తి -గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట ఎంఎల్‌ఎ చంటిబాబు సతీమణి జ్యోతుల వేణమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని వికలాంగుల పిల్లలకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు సతీమణి వేణమ్మ పుట్టినరోజు సందర్భంగా పిల్లల మధ్య భారీ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నట్టు చెప్పారు. పిల్లల తల్లిదండ్రులకు భోజన ఏర్పాటు చేశారు. వికలాంగుల కోసం 7 ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్, వైసిపి గోకవరం మండల అధ్యక్షులు పాటి రాంబాబు, కర్రి సూరారెడ్డి, టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, ఎంపిటిసి నరాలశెట్టి గౌతమి, తోలేటి రమ్యశ్రీ ప్రసాద్, ఉనుకూరి యేసురత్నం, ఎఎంసి డైరెక్టర్ బత్తుల నానాజీ, ఎం.సతీష్ భవిత సెంటర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ల అందజేత

చాగల్లు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలవలపల్లి విద్యార్థులకు గుమ్మపు సత్య దంపతులు(ఎక్స్ ఆర్మీ ఫౌండర్) రూ.10,000 విలువగల 20 జతలు స్పోర్ట్స్ డ్రెస్సులు విద్యార్థులకు అందజేశారు . గుమ్మపు సుందరరావు, మరియు గుమ్మపు జ్యోతి బాబు విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. అందుకుగాను గుమ్మపు సత్య ఫ్యామిలీ అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల వివిఎస్ లక్ష్మీనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు కొయ్య గంగాధర్, ఉపాధ్యాయులు మరియు ఎస్ఎంఎస్ సభ్యులు గ్రామ పెద్దలు అందరూ వారిని ఘనంగా సన్మానించారు.



నూతన అధ్యక్ష కార్యదర్శులతో కమిటీసభ్యులు

సిఐటియు యు.కొత్తపల్లి మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

సిఐటియు మండల మహాసభ కామ్రేడ్ సాకా రత్నం ప్రాంగణంలో సాంబ శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు కాకినాడ జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ హాజరయ్యారు.తొలుత ఈ మధ్యకాలంలో మరణించిన ప్రజాతంత్ర నాయకులకు సంతాప తీర్మానాన్ని కామ్రేడ్ కెవివి సత్యనారాయణ ప్రవేశపెట్టారు. అనంతరం సిఐటియు కార్యదర్శి కె నాగేశ్వరరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. నివేదికను మహాసభ ఆమోదించారు. అనంతరం అధ్యక్షులు చంద్రమళ్ళ పద్మ మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, స్కీం వర్కర్స్‌కి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, రైతులకి పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించ చేయాలని తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కె నాగేశ్వరరావు, కెవివి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా సిహెచ్ సాంబ శివకుమార్, డి.పద్మ మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

భీమేశ్వరుని ఆదాయం రూ. 24.54 లక్షలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట భీమేశ్వరాలయ కార్తీక మాస ఆదాయం రూ. 24,54,050 లు వచ్చినట్లు ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఆలయంలో కార్తీకమాస హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. 2021 సంవత్సరం కార్తీకమాసంలో స్వామివారి హుండీల ఆదాయం రూ. 13,94,750లు రాగా ఈ ఏడాది రూ. 24,54,050లు వచ్చినట్లు చెప్పారు. గత ఏడాదికి పోలిస్తే ఈ ఏడాది కార్తీక్ మాసా హుండీల ఆదాయం రూ. 10,59,300 మేర పెరిగినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మట్టపల్లి రమేష్ బాబు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది సేవలు అందించారు.

జ్యోతుల రెడీమేడ్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

ద్వారంపూడి మున్సిపల్ కాంప్లెక్స్ పేరిట రూ.రెండు కోట్ల వ్యయంతో సుమారు 55 దుకాణాల సముదాయంతో నిర్మించిన జ్యోతుల రెడీమేడ్ మార్కెట్‌ను సోమవారం సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం శరత్ కమిటీ భవనాన్ని సందర్శించిన ఎంఎల్ఎ ద్వారంపూడి అక్కడి ముస్లిం ప్రతినిధులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కౌడా ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్నకుమార్, కమిషనర్ కె. రమేష్, ఎడిసి సిహెచ్ నాగ నరసింహా రావు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రి అనంతలక్ష్మి, జ్యోతుల రెడీమేడ్ మార్కెట్ వర్తక సంఘ ప్రతినిధి ఎంకే మొయినుద్దీన్, కాకినాడ జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుడు రహమతి ఖాన్, అధికారులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వైసిపి నుంచి బయటకు పంపేందుకు ప్రయత్నాలు

రౌతులపూడి ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి - రౌతులపూడి

అధికార వైసిపి నుంచి తనను బయటకు పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎ సి గోవింద్ ఆధ్వర్యంలో 2023- 24 అంచనాలకు సంబంధించిన బడ్జెట్ పై జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల పరిషత్ నిధులు మంజూరు. పనుల వివరాలు తెలియజేయాలని అడుగుతున్నా చెప్పడం లేదని తెలుసుకోవాలని ప్రయత్నం చేసిన పనుల వివరాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. మండల పరిషత్ మెజార్టీ సభ్యుల ఆమోదంతోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, తీర్మానాలు జరగాల్సి ఉన్న ఎంపీపీ తిరుమల రాయల సభా దృష్టికి తీసుకురాగా ఎంపిపిగా ఉన్న తను ఏం చేయాలని రాజ్యలక్ష్మి ఎదురు ప్రశ్న వేశారు. దీంతో మిగిలిన 11మంది ఎంపిటిసి సభ్యులు మహిళా అంగీకరిస్తే మీరు ఎంపిపి అవ్వాలని ఎదురుదాడికి దిగారు. గిరిజన మహిళా అయినందునని తనను చిన్నచూపు చూస్తున్నారని ఎంపిపి రాజలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వైసిపికి చెందిన 11మంది ఎంపిటిసి సభ్యులు వాకౌట్ చేయడంతో సమావేశం వాయిదా వేసినట్లు ఎంపిడిఒ గోవింద ప్రకటించారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ పరిధిలో జగనన్న ఇళ్ల కాలనీల లబ్దిదారులందరూ వేగవంతంగా తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మెప్మా పీడీ పి. ప్రియం వద అన్నారు. సోమవారం స్థానిక మెప్మా కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర అధ్యక్షతన మెప్మా,హౌసింగ్,సచివాలయం ల సిబ్బంది, అధికారులు, లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ ఈ రాజు,ఏ ఈ లు, సచివాలయాల అధికారులు, మెప్మా సీఎం ఎం వెంకటలక్ష్మి, సిఒ లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మహిళలు లైంగిక వేధింపులపై అవగాహన తప్పనిసరిగా పెంపొందించు కోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగపార్వతి పిలుపునిచ్చారు. మండలం తాళ్లూరు ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు సహక రించాలన్నారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి పీజీ వరకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తూ ఎంత గానో తోడ్పడుతోందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

ఇటీవల కూలి పని నిమిత్తం దివాన్ చెరువు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన వెలిది సూరిబాబు కుటుంబ సభ్యులను సోమవారం జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు, మారిశెట్టి భద్రం, పాలచర్ల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, సర్వసిద్ధి లక్ష్మణరావు, తెలగ రెడ్డి భద్ర రావు ఉన్నారు.

వికలాంగులకు పరికరాల పంపిణీ

ప్రజాశక్తి - కాజులూరు

కాజులరు భవిత కేంద్రలో ఎంఇఒ కెవివి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన దివ్యాంగులదినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వం అందించిన సిపి చైర్లు వీల్ చైర్లు మూడు చక్రాల సైకిళ్లను జడ్పిటిసి వనుము వెంకట సుబ్బారావు, ఎంపిపి మాత భారతి మురళి ఎంపిడిఒ ఇందిరా పంపిణీ చేశారు.

సిహెచ్‌సిలో ఎక్స్‌రే విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు సిహెచ్‌సిలో ఏర్పాటుచేసిన ఎక్స్ రే విభాగాన్ని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్పిటిసి దొమ్మేటి సాగర్, స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, వైకాపా మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపీపీ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని పి. మల్లవరం పెద్దపేటలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రానికి ఎంపీపీ రాయుడు సునీత సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, వైస్ ఎంపీపీ దూలిపూడి నాగేంద్ర ప్రసాద్, కుడుపూడి శివన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ఎంపీటీసీ దున్న రాంబాబు, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఆడిట్ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆడిట్ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆడిట్ అభ్యంతరాలపై వివిధ విభాగాల సూపరింటెం డెంట్లు, అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. 2020-21 నాటికి దాదాపు 2,500 ఆడిట్ అభ్యంతరాలు ఉన్నాయని, అప్పట్లో రూ. 79 కోట్లకు సంబంధించి సుమారు 200కు పైగా ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించగలిగామన్నారు. త్వరలో దీనిపై ఆర్‌డిడి నుండి షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున పెండింగ్‌లో ఉన్న అభ్యంతరాలపై సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 170-180 అభ్యంతరాలకు సమాధానాలు కూడా ఇచ్చామని, రానున్న రోజుల్లో సుమారు 200 నుంచి 300 అభ్యంతరాలకు సమాధానాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం-2005 ద్వారా వచ్చిన దరఖాస్తులపై అదనపు కమిషనర్ నాగనరసింహారావు సోమవారం సాయంత్రం సమీక్షించారు. కిందిస్థాయిలో ఇచ్చిన సమాధానంపై దరఖాస్తు దారుడు సంతృప్తి చెందకపోతే ఫస్ట్ అప్లేట్ అథారిటీగా ఉన్న తన దృష్టికి వస్తుందని, అప్పటికీ సంతృప్తి చెందకపోతే ఇన్ఫర్మేషన్ కమిషనర్‌కు వెళుతుందన్నారు. ఈ స్థితిలో ఆర్‌టీఐలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో సమాధానం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎడిసి కోరారు. ఆయా దరఖాస్తులను సంబంధిత పీఐవోల ద్వారా 35 రోజుల వ్యవధిలో సమాధానాలు ఇవ్వాలని కోరారు. ఇందుకు సంబంధించి మేనేజర్ కర్రి సత్యనారాయణ జనరల్ పీఐవోగా పర్యవేక్షిస్తారన్నారు.

రాష్ట్రస్థాయి బాలికల హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో సీఎం కప్ 37వ రాష్ట్ర హ్యాండ్ బాల్ జూనియర్ బాలికల ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దొరబాబు, ఎంపీ వంగా గీత, రాష్ట్ర క్రీడల కార్యదర్శి వీరాంజనేయులు పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎంపీ గీత, క్రీడా పతాకాన్ని హౌసింగ్ చైర్మన్ దొరబాబు ఆవిష్కరించారు. క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి క్రీడావందనం చేశారు. అనంతరం రెండు రోజుల పాటు జరిగే హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడల్లో 15 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి రోజు సాయంత్రానికి ఫస్ట్ మొదటి రౌండ్లో నంద్యాల, విశాఖ జట్లు విజయం సాధించాయి. నంద్యాల జట్టు బాపట్ల జట్టు పైన, విశాఖ జట్టు ప్రకాశం జట్టు పైన ఆదిఖ్యత సాధించి ముందంజలో ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా నిర్వహణా కార్యదర్శి పి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు ఇమిడి సెట్టి నాగేంద్ర కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, టెక్నికల్ ఇన్చార్జి ఏ చంద్రరావు, సీఐ దుర్గాప్రసాద్, ఎస్ఐ సునీత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి, కౌన్సిలర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎ.పి.సిఎం.ప్రైజ్ మనీ టోర్నమెంట్ 2022 లో భాగంగాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ జరిగిన జిల్లా స్థాయి పోటీలను జాయింట్ కలెక్టర్ ఇలాక్కియ ప్రారంభించారు. నియోజకవర్గాలలో ఎంపికైన మొత్తం 375 మంది క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేసి జెసి ఇలాక్కియాకు గౌర వందనం సమర్పించారు.. జిల్లా నలు మూలల నుంచి క్రికెట్ పురుషులు, మహిళా విభాగాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో డి.ఎస్.సునీత, ముఖ్య కార్య నిర్వహణాధికారి, కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ శ్రీనివాస్ ఎల్.జార్జి, వివిధ అసోసియేషన్ల నుంచి వై.బంగారు రాజు, వి.రవిరాజు, నూక రాజు, వ్యాయామ ఉపాధ్యాయుల, క్రీడా శిక్షకులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

ప్రజాశక్తి - గండేపల్లి



సాయి ఆస్పత్రి 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి గీత, ఎంఎల్ఎ చంటిబాబు

నిరుపేద, సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందు బాటులో ఉంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎంపి వంగా గీత, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట శివారు సాయి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో నవజాత శిశువులకు వైద్య సేవలను ఎంపి గీత, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూలు సోమవారం ప్రారంభించారు. అనంతరం జడ్.రాగం పేట శివారు సిహెచ్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. సాయి ఆస్పత్రి అధినేత డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన నవజాత శిశువులు బరువు తక్కువ పుట్టడం, నెలలు నిండకుండా పుట్టడం ఇతర ఇతర సమస్యలతో పుట్టిన నవజాత శిశువులకు లిఎన్ ఐసియు, పిఐసియు లెవెల్ వన్, లెవల్ టు సేవలను ప్రారంభిం చామన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పిల్లల విభాగాలకు సంబంధించిన వైద్య గదులను, సాయి ఆస్పత్రి 2023వ సంవత్సరం క్యాలెండర్‌ను ఎంపీ గీత ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాయి ఆసుపత్రి డైరెక్టర్ ఎర్రబాబు, మేనేజర్ సందీప్, కందుల చిట్టిబాబు, బండారు రాజా, బాబు, ప్రసాద్, తెదేపా నాయకులు మారిశెట్టి భద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్స్ కట్టలేదని కొట్టారు...

- కలెక్టరేటుకు వచ్చిన బాధితుడు

- పెచ్చుమీరుతున్న ప్రవేట్ ఫైనాన్స్ యజమాన్యాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ట్రెజరీ కాలనీకి చెందిన గిడుదురు విశ్వనాథం బైక్ ఫైనాన్స్ కట్టలేదని కాకినాడకు చెందిన ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు కొట్టారని న్యాయం చేయాలంటూ, సోమవారం కాకినాడ కలెక్టరేట్ కి వచ్చారు. గిడుదురు విశ్వనాథం కాకినాడలో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ వద్ద తన ద్విచక్ర వాహనానికి ఫైనాన్స్ చేయించుకున్నాడు. ఒక వాయిదా కట్టకపోవడంతో ఫైనాన్స్ యాజమాన్యం నవంబర్ 8న బాధితుడుపై దాడి చేసి వాహనాన్ని తీసుకు వెళ్లి పోయారు. అయితే బాధితుడు ప్రతి నెలా సక్రమంగా సొమ్ములు చెల్లిస్తున్నా, ఒక నెల ఆలస్యం అవ్వడంతో ఇంటికి వచ్చి ఇష్టం వచ్చినట్లు కొట్టి వానని తీసుకువెళ్లిపోయారని బాధితుడు విశ్వనాథం ఆవేదన వ్యక్తం చేశాడు.కాకినాడ టూ టౌన్ లో ఫిర్యాదు చేసినా, ఎస్పీ స్పందనలో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకూ ఎటువంటి న్యాయము జరగలేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్దామని కలెక్టరేట్‌కి వచ్చానని, స్పందన పెదపూడిలో జరగడంతో వచ్చే సోమవారం కలెక్టర్‌కు తమ సమస్యను తెలిపి, న్యాయం కోరతానని బాధితుడు అంటున్నాడు.

సుంకరపాలెంలో శంకర్ రెసిడెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు



ఎంపీ బోస్ , మల్లాడి కష్ణారావుకు జ్ఞాపికలు అందిస్తున్న శంకర్ రెసిడెన్సి నిర్వాహకులు

సుంకరపాలెం సాయిబాబా గుడి ఎదురుగా నూతనంగా నిర్మించిన శంకర్ రెసిడెన్సీని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పుదుచ్చేరి రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. అధునాతన సదుపాయాలతో శంకర్ రెసిడెన్సీని నిర్మించినట్లు అధినేత పిల్లి శంకర్, వెంకట నరేంద్రలు తెలిపారు. శంకర్ రెసిడెన్సి వ్యవస్థాపకులు ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిల్లి సుభాష్ చంద్రబోస్, మల్లాడి కష్ణారావు లు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, యానం ఎంఎల్ఎ గొల్లపల్లి అశోక్, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, గుత్తుల సాయి, ఎంపిపి రాయుడు సునీత, వైకాపా రాష్ట్ర నాయకులు కుడుపూడి శివన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానిక సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, ఎంపిటిసి గుత్తుల శ్రీనివాస్, పిల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారికి శంకర్ జ్ఞాపికలను అందజేశారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంకు చెందిన కోట సువర్ణ రాజు క్యాటరింగ్ పనిమీద కొవ్వూరు వెళుతుండగా దొమ్మేరులో రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయాలు కావడంతో కాకినాడ జిజిహెచ్ కు తరలించగా చికిత్స తీసుకుంటున్న తరుణంలో శనివారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచాడు. రాజు భౌతిక కాయం సోమవారం సాయంత్రం గ్రామానికి చేరుకుంది ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు రాంబాబు అమ్మాజీ దంపతులు బోరున విలపిస్తున్నారు. అందరితో కలిసి సరదాగా ఉండే రాజు మృతి చెందడంతో స్నేహితుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాజు భౌతిక కాయాన్ని గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం పటవల వద్ద జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్టు కోరంగి పోలీసులు తెలిపారు. అమలాపురం నుంచి కాకినాడ వెళుతున్న ఐషర్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న తూరను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. వ్యాన్ ముందుభాగం ఇరుక్కుపోయింది. వ్యాన్ డ్రైవర్ శీలం సాయిబాబు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయి కాళ్లు విరిగిపోయాయి. శీలం సత్య నారాయణ, బొక్కా ప్రసాద్‌కు గాయాలయ్యాయి. వ్యాన్ ముందు భాగంలో ఇరుక్కున్న వారిని స్థానికులు సూరంపూడి శ్రీనివాస్, కోరంగి పోలీస్ సురేష్, స్థానికులు బయటకు లాగి క్షతగాత్రులను కాకినాడ జిజిహెచ్ కు తరలించారు.

ఎక్సైజ్ దాడులు : మద్యం బాటిళ్ల స్వాధీనం

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరు మండలం పల్లిపాలెంలో తాళ్లరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె .వెంకట భవాని ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించి యానాం నుండి మద్యాన్ని తెచ్చి విక్రయిస్తున్న తమిరిశెట్టి రామారెడ్డిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 6 క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, కాకినాడ ఎక్సైజ్ కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ భవాని తెలిపారు. ఈ దాడుల లో ఎస్ఐ ఎంవివిబి కుమార్, కానిస్టేబుల్ కె.వీర భద్రరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.10 వేలు జరిమానా

ప్రజాశక్తి - కాజులూరు

కరప మండలం యండమూరుకి చెందిన మేడిశెట్టి సింహాచలం శుక్రవారం మద్యం సేవించి వాహనం నడుపుతుండడంతో అతనిని గొల్ల పాలెం ఎస్ఐ ఎస్.తులసీరామ్ అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కాకినాడ మూడవ ఏజె ఎఫ్‌సిఎం న్యాయమూర్తి భరద్వాజ రూ.పదివేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ఎస్.తులసీరామ్ తెలిపారు.

సీతారామాంజనేయ జయంత్యుత్సవం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక మిరపకాయలు వీధిలో సీతారామాంజనేయ స్వామి 59వ జయంతోత్సవం అర్చకులు మైలవరపు జోగా చార్యులు సోమవారం నిర్వహించారు. చిత్రాడ శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం కోలాటం నిర్వహించారు.

నేటి నుంచి పిపిసిపై శిక్షణ

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్(పిపిసి)పై మంగళవారం నుంచి ఈనెల 9వరకూ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మంగళవారం మండలంలోని కేదార్లంక, అద్దంకివారిలంక, కపిలేశ్వరపురం ,తాతపూడి, మాచర, కోరుమిల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులు, ఫ్రంట్ లైన్ వర్కర్స్, లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఈ శిక్షణకు హాజరుకావాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం గం 5:30 వరకు వరకు శిక్షణ ఉంటుందన్నారు. 8న. నేలటూరు, వల్లూరు, వడ్లమూరు, నిరసనమెట్ట, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, గ్రామాలకు, 9న వెదురుమూడి ,అంగర ,పడమర కండ్రిక, వాకతిప్ప, నాగుల చెరువు, టేకి గ్రామాలకు సంబంధించిన వారికి శిక్షణ ఉంటుందన్నారు.

విఆర్ఒపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం

సమనస విఆర్ఒ గణపతిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశారు. విఆర్ఒ ప్రజలు సమస్యలను పరిష్కరించట్లేదని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండట్లేదన్నారు. ఫోన్ చేస్తే తహశీల్దార్, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఉన్నానంటూ చెబుతున్నారన్నారు. అక్కడికి వెళ్లి చూస్తూ ఆ కార్యాలయాల్లోనూ ఉండట్లేదన్నారు. అమలాపురం తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు లేదన్నారు. దీంతో స్పందనలో ఫిర్యాదు చేశానని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు

ప్రజాశక్తి - అంబాజీపేట(పి.గన్నవరం)

ప్రకృతి వ్యవసాయతో భూసారాన్ని రక్షించుకోవచ్చని వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు. ఆర్.ఏనుగుపల్లిలో రుద్రరాజు వెంకటసూర్యనారాయణ పొలంలో సోమవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. భూసారం పెంచుకోవడం, పంట మార్పిడి విధానం పాటించాని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ జోషెఫ్, నాగవేణి, వీరబాబు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సభ జయప్రదానికి పిలుపు

ఉప్పలగుప్తం : అమలాపురంలో ఈ నెల 11న నిర్వహించే మాదిగ, ఉప కులాల సభను విజయవంతం చేయాలని మాదిగ పొలిటికల్ జెఎసి సమావేశం కోరింది. ఉప్పలగుప్తంలో సోమవారం పొలిటికల్ జెఎసి నాయకుడు తొత్తరమూడి నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. పొలిటికల్ జెఎసి చైర్మన్ బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ సభ విజయవంతానికి అందరకూ కృషి చేయాలన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీరాములు, విద్యాసాగర్, వి.నరసింహమూర్తి, ఈతకోట కష్ణ తదితరులు పాల్గొన్నారు.

జెసిని కలిసిన విఆర్ఒ సంఘం నేతలు

పెరవలి : జాయింట్ కలెక్టర్‌గా ఎ.తేజ్ భరత్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విర్ఒల సంఘం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, జిల్లా అధ్యక్షుడు కూచిమంచి సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి సొంగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సర్వేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు ప్రభాకరరావు ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను నిలిపేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట(పి.గన్నవరం)

పి.గన్నవరం మండల పరిధిలోని నాగుల్లంక శివారు పెదకందాలపాలెం, మానేపల్లి శివారు శివాయిలంకలో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపేయాలని మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం సొసైటీ సభ్యులు, రైతులతో కలసి అక్రమ మట్టి తవ్వకాల ప్రాంతాలను ఆయన పరిశీలించారు. నేతాజీ సిసిఎఫ్ పేరుతో బినామీలు కొంతమంది ఈ అక్రమ దందాకు లక్షలాది రూపాయలు ముడుపులు స్వీకరించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. దీనిపై తహశీల్దార్‌ను వివరణ కోరగా సరైన సమాధానం లేదన్నారు. మైనింగ్ అధికారులకు పోన్ చేస్తే ఎటువంటి అనుమతులు ఇవ్వలేదంటున్నారని, పంచాయతీ రాజ్ ఇచ్చినట్లుగా చెపుతున్నారన్నారు. .మట్టి అక్రమ తవ్వకాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కడియం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసిపి కార్యకర్తకు వైసిపి నాయకుడు తిరుమలశెట్టి వాసు సోమవారం రూ.పది వేల ఆర్థిక సాయం అందజేశారు. జీవనోపాధి నిమిత్తం కడియం భాస్కర్ నగర్‌లో నివాసముంటున్న మురమండ గ్రామానికి చెందిన బిళ్లకుర్తి ముత్యాలరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. కుడి కాలు విరిగిపోవడంతో కుటుంబ పోషణ భారమై, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న కడియపులంక గ్రామానికి చెందిన యువ నర్సరీ రైతు, వాసు ముత్యాలరావును పరామర్శించి, నగదు సాయం అందించారు.

గృహ సాయం పెంచాలని ధర్నా

రాజమహేంద్రవరం : నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీలో ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు రూ.1 లక్షా 80 నుంచి రూ.ఐదు లక్షలు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం లబ్ధిదారులు తీసుకువచ్చిన దరఖాస్తు ఫారాలను స్పందనలో అందజేశారు. అనపర్తి, సీతానగరం, రాజమహేంద్రవరం, సిటీ రూరల్ గోపాలపురం తదితర ప్రాంతాల్లో 650 దరఖాస్తులకు పైగా అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ జగనన్న కాలనీలో లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోలేక పునాదులకే పరిమితం అవుతున్నారని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చే సాయం ఏమాత్రం సరిపోవడలేదని ఆయన తెలిపారు. ఒకపక్క సిమెంటు, ఇసుక, ఇనుము నిర్మాణ సామగ్రి ధరలు ఆకాశం అంటుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వం రూ.5 లక్షల ఇంటి వ్యయానికి పెంచాలని మధు డిమాండ్ చేశారు.

మేట్ ఎంపికపై విచారణ చేయాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నాగుల చెరువు గ్రామంలో ఉపాధి మేట్ ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి న్యాయం చేయాలంటూ సర్పంచ్ వాసంశెట్టి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు కుంచే ప్రసన్నకుమార్ సోమవారం స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

వ్యాపార రంగంలో అగ్రగామిగా నిలవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరం అన్ని రంగాకూ కేంద్రంగా భాసిల్లుతోందని, ఎన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు వచ్చినా నగర ప్రజలు ఆదరిస్తారని వైసిపి పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం రాజమండ్రి మెరక వీధి కెవిఆర్ స్వామి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మహదేవ్ ఫ్యాన్సీ అండ్ కంగన్ హాల్ ప్రారంభోత్సంలో హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత, రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డితో కలిసి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాపార నిర్వాహకులను అభినందించారు.

భూముల అమ్మకాలు నిలిపేయాలని ధర్నా

ప్రజాశక్తి-రావులపాలెం

మండలంలో కోమరాజులంక గ్రామ దేవత లంకాలమ్మ భూముల అమ్మకం ఆపాలంటూ గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తొలుత గ్రామంలో ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ భూమిని అమ్మితే సహించేది లేదన్నారు. ఆలయం పేరున పాస్ బుక్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఏలూరు వెళ్లి పింఛను అందజేత

తాళ్లపూడి : తాళ్లపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు పెదపాటి సక్కుబాయి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు వైద్యం కోసం వెళ్లి కూతురి ఇంటిదగ్గర ఉంటోంది. డిసెంబర్ నెల పెన్షన్ అందుకోవాల్సిన ఆమె గ్రామంలో లేని విషయం తెలుసుకున్న తాళ్లపూడి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జి.గణేష్ ఏలూరు వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ సేవలను ఎంపిడిఒ ఎం.రాజశేఖర్, గ్రామ సర్పంచ్ నక్కా అనురాధ, కార్యదర్శి డి.శ్రీనివాస్, వైసిపి నాయకులు నక్కా చిట్టిబాబు ప్రశంసించారు.

350 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం సీతానగరం కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో రామకృష్ణ మిషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ నిమిత్తం 11 మందిని వేమగిరి ఆసుపత్రికి తరలించారు. వైద్య శిబిరంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ టివి.సుబ్బారావు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, వెంకటరమణ, చంటిబాబు, నరసింహం, జగపతిరాజు, నరసింహారావు, ఈశ్వరుడు, రవీంద్రబాబు పాల్గొన్నారు.